బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తే ఊరుకోం

బేగంపేట్, మే 30: తెలంగాణ జాతి పిత కేసీఆర్‌ను విమర్శిస్తే సహించేదిలే దని తెలంగాణ ఉద్యమకారుడు రాగ నాగరాజుగౌడ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన టీడీపీ మహా నాడు సభలో టీడీపీ నేత నన్నూరి సర్సి రెడ్డి కేసీఆర్ పట్ల కించపరిచే విధంగా మాట్లాడటాన్ని నాగరాజు తీవ్రంగా ఖండించారు. పోరాడి ప్రత్యేక తెలం గాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని ప్రగతి పథం లో నడిపిం చిన మహా నేత కేసీఆర్ అని అన్నారు. అలాంటి నేతను విమర్శించే అర్హత ఏ ఇతర పార్టీ నాయకులకు లేదన్నారు. కేసీఆర్‌పై అవాక్కులు చెవాక్కులు పేలితే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. భవిష్యత్‌లో ఏ పార్టీ నేత అయినా తెలంగాణ జాతిపిత కేసీ ఆర్‌ను విమర్శిస్తే ఊరుకోబోమని అన్నారు.

లీజురద్దు కోసం పోరాడుదాం ఓయూ భూములు పరిరక్షించుకుందాం

సికింద్రాబాద్, మే 30: ఓయూ లెఫ్ట్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నేడు శనివారం ఉదయం 10:30 గంటలకు ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఆద్య కళ, ఆది ధ్వని స్వచ్ఛంద సంస్థ లకు ఇచ్చిన ఓయూ భూమి లీజును వెంటనే రద్దు చేయాలని ఓయూ లెఫ్ట్ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఉస్మానియా యూని వర్సిటీ భూములను పరిరక్షించుకుందా మనే డిమాండ్‌తో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఓయూ లెఫ్ట్ విద్యార్థి సంఘాల నాయ కులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ మీడియా సమావేశానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు సకాలంలో విచ్చేసి సహకరిం చగలరని విజ్ఞప్తి చేశారు. ఇతర వివరా లకు సెల్ నంబర్లు లెఫ్ట్ విద్యార్థి సంఘాలు, ఉస్మానియా యూనివర్సిటీ 95503 95232, 93479 88026, 77309 5953, 86868 53218 సంప్రదించగలరని కోరారు.

నిధులు లేక.. నిర్మాణం సాగక

- నిలిచిపోయిన పాఠశాల పనులు
- గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.4.32 కోట్ల నిధులు కేటాయింపు
- పట్టించుకోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం


నిర్మాణ దశలో ఉన్న ముషీరాబాద్ పాఠశాల భవనం

ముషీరాబాద్, మే 30: ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. నిధులు లేక ఏడాదిన్నర నుంచి భవన నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.4.32 కోట్ల నిధులు కేటా యించి పనులు ప్రారంభిస్తే, కాంగ్రెస్ సర్కారు సరిపడా నిధులు కేటాయించక చోద్యం చూస్తున్నది. దీంతో నిర్మాణ పనులు ఏడాదిన్నర కాలంగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందంగా మారింది. ప్రస్తుత విద్యా సంవత్సరం మరో వారం రోజుల్లో ప్రారంభ కానుండగా పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తికాక పోవడంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే గుత్తేదారుకు ప్రభుత్వం నుంచి బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని పేర్కొంటు న్నారు. గత గుత్తెదారు జీ ప్లేస్ 1 స్లాబులు నిర్మించి నిధుల కోసం ఎదురు చూస్తున్నారు. దీంతో పాఠశాల విద్యార్థులు ఓకే భవనంలో షిఫ్టింగ్ పద్ధతిలో చదువులు కొనసాగిస్తున్నారు. ఏడాదిన్నరగా ముషీరాబాద్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉన్నత పాఠశాలలో తమ చదువును కొనసాగిస్తున్నారు. విద్యా ర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో గత ఏడాది షిఫ్టింగ్ పద్ధ తిలో తరగతులు నిర్వహించారు. ఉదయం ప్రాథమిక పాఠ శాల, సాయంత్రం ఉన్నత పాఠశాలను నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం ఉన్నత పాఠశాలలో 600 మంది విద్యార్థులు ఉండ డంతో క్లాసులు నిర్వహించడం కష్టతరంగా మారుతోందని ఉపాధ్యాయుల ద్వారా తెలుస్తున్నది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాల భవన నిర్మాణ పనులు చేప ట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

వారాసిగూడలో అధికారులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, మే 30: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరి స్తున్నామని కార్పొరేటర్ హేమ అన్నారు. వారాసిగూడ మీన బేకరి లేన్‌లో ఓవర్ ఫ్లో సమస్య ఉందని స్థానికులు ఆమె దృష్టికి తీసు కురాగా అధికారులతో కలిసి పర్యటించారు. డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవ్వడానికి గల కారణాలు తెలుసుకొని త్వరగా సమస్యను పరిష్కరించా లని అధికారులను ఆదేశించారు. త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిరా నగర్‌లోని బస్తీ దవాఖానను కార్పొరేటర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె బస్తీ దవాఖాన నిర్వహణపై డాక్టర్లను అడిగి తెలు సుకున్నారు. సమయానికి మందులు, కావ లసిన సామగ్రి అందుతుందా లేదా అని ఆరా తీశారు. సరైన వసతులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కొంత రినోవేషన్ చేయాల్సి ఉంది అని కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వెంటనే జీహెచ్ఎంసీ, ఏఈతో మాట్లాడి రెనోవేషన్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్, జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, బస్తీ దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సృజల తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

అడ్డగుట్ట, మే 30: తెలంగాణ ఉద్యమకా రుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి తక్షణమే వారికి గుర్తింపు కార్డు లను అందజేయాలని తెలంగాణ ఉద్యమకా రుల జాయింట్ యాక్షన్ కమిటీ కోరింది. మారేడుపల్లి తహసీల్దార్ భీమయ్యగౌడ్‌కు కమిటీ చైర్మన్ ఎస్.యాదగిరి ఆధ్వర్యంలో ప్రతినిధులు శుక్రవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఉద్యమకారులకు 250 గజాల్లో నాలుగు గదుల ఇంటిని నిర్మించి ఇవ్వడంతో పాటు ప్రతినెల 30 వేల గౌరవ వేతనాన్ని ఇవ్వాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతేకాకుండా 100 ఎకరాల్లో అమరవీరుల స్మృతివనాన్ని ఏర్పాటు చేయా లని తెలిపారు. మలిదశ ఉద్యమంలో 1200 మంది అమరులయ్యారని, వారి కుటుంబా లను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని పేర్కొన్నారు. వినతిపత్రం సమ ర్పించిన వారిలో టీయూజేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రతినిధులు మహమ్మద్, దేవయ్య, మురళి, అంజమ్మ, వెంకటలక్ష్మి, కిష్టయ్య, స్వరూప, కోటేశ్వరరావు, రవీందర్, సునీత, యాదగిరి, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మారేడ్‌పల్లి తహసీల్దార్ భీమయ్యగౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న జేఏసీ చైర్మన్ ఎస్.యాదగిరి, తదితరులు

పేదల వైద్య సేవలకు సహకారం

సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సీతాఫల్‌మండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఎల్వోసీ మంజూరు పత్రాలను అందజేస్తున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సికింద్రాబాద్, మే 30: పేదల వైద్య సేవ లకు సహకారం అందిస్తున్నామని సికింద్రా బాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ అన్నారు. నియోజకవర్గంలోని లాలాగూడ నివాసి వసంత, తుకారంగేట్ నివాసి మణెమ్మ అనా రోగ్యంతో సతమతమవుతున్న దశలో సమా చారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యే పద్మారా వుగౌడ్ వారికి రూ.మూడు లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్వోసీ) పత్రా లను సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిరు పేదలకు నాణ్యమైన వైద్యం భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని పద్మా రావుగౌడ్ అన్నారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సీతాఫల్‌మండిలోని తమ కార్యాలయానికి వచ్చి వాకబు చేయాలని సూచించారు. వైద్య సేవలకు అధిక ప్రాము ఖ్యతను కల్పిస్తున్నాని పేర్కొన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో రోగులు చికిత్స పొందేందుకు వీలుగా ఈ పత్రాలను అందించామని పద్మా రావుగౌడ్ పేర్కొన్నారు.

గురుకుల సెక్రటరీ వ్యాఖ్యలు అర్ధరహితం

నామ సైదులు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

సికింద్రాబాద్, మే 30: విద్యార్థులపై ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణి వ్యాఖ్య లు అర్ధరహితమని ఉస్మానియా యూనివ ర్సిటీ విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండిం చాయి. ఇటీవల ఆమె మాట్లాడిన వ్యాఖ్యల ఆడియో బయటికి వచ్చిన విషయం తెలి సిందే. 'గురుకుల పాఠశాలల్లో చదివే విద్యా ర్థులు టాయిలెట్లు కడగడం, ఎవరి రూమ్ వాళ్లే క్లీన్ చేసుకోవటంలో తప్పేంటి. ఎవ రొచ్చి చేస్తరు. గురుకుల పిల్లలు పాష్ ఫ్యామి లీ నుంచి రాలేదు. వాళ్ల టేబుల్ మీదకి ఫుడ్ రాదు. రోటీలు చేయాల్సిందే. నేర్చుకుంటరు కదా' అని ఆమె వారం క్రితం చేసిన వ్యాఖ్య లు బుధవారం వెలుగులోకి వచ్చాయి. అవ మానకరంగా, కుల వివక్షను ప్రోత్సహించేలా ఆమె మాటలు ఉన్నాయని ఆరోపించారు. దళిత బిడ్డలంటే ఆమెకు ఎందుకంత వివక్ష అని ప్రశ్నించారు. ఎస్సీ గురుకులాల్లో టాయి లెట్లు, హాస్టల్ గదులను విద్యార్థులతో క్లీన్ చేయించాలని ఆదేశాలు ఇచ్చిన ఐఏఎస్ ఆఫీ సర్‌ను విధుల నుంచి తొలగించి, చట్ట ప్రకా రం చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియే షన్ (అంసా) ఓయూ అధ్యక్షుడు నామ సైదులు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు గ్యార నరేష్, మాల సంఘాల జేఏసీ నాయకులు మాదాసు రాహుల్, మాసంపల్లి శ్రీకాంత్, మదునూరి రాహుల్, దివాకర్, సతీష్, రమేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మునిమాణిక్యం సంస్కరణ సభ


నరసింహారావు చిత్రపటానికి నివాళులర్పించిన సీహెచ్ త్రినాథరావు

ముషీరాబాద్, మే 30: చిక్కడపల్లి త్యాగ రాయ గానసభలో జరుగుతున్న ఎందరో మహానుభావులు మధుర స్మృతులలో భాగంగా శుక్రవారం మత సంస్కరణ ఉద్య మకర్త ముని మాణిక్యం నరసింహారావు సంస్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు సీహెచ్ త్రినాథరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ముని మాణిక్యం నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత సంస్కరణ ఉద్యమానికి శ్రీకారం చుట్టి మతం రైతు సమాజం కోసం చేశారని అన్నారు. గానసభ అధ్యక్షుడు అధ్య క్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జైహింద్, జ్యోతి, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సభ


గడ్డం శ్రీనివాసును సత్కరిస్తున్న ఆర్టీసీ అధికారులు

ముషీరాబాద్, మే 30: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీని వాస్ ఉద్యోగ విరమణ సభ శుక్రవారం జరి గింది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఈడీ (ఆప రేషన్) మునిశేఖర్, మెకానికల్ ఇంజినీరింగ్ సెక్షన్ అధికారి వెంకన్న, చీఫ్ పర్సనల్ మేనే జర్ ఉషాదేవి, రిటైర్డ్ ఈడీ కృష్ణకాంత్ పాల్గొని గడ్డం శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కృష్ణ, బీవీ రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలి

శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందించిన నర్సింహమూర్తి, డాక్టర్ రోహిత్‌రెడ్డి

బన్సీలాల్‌పేట్, మే 30: సీపీఆర్ గురించి అవగాహన ఉంటే ఎవరైనా గుండెపోటుకు గురైన సమయంలో సీపీఆర్ చేసినట్లయితే వారి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుం దని గాంధీ ఆలుమ్ని అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ పి.రోహిత్‌రెడ్డి అన్నారు. జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గాంధీ మెడికల్ కళా శాల ఆలుమ్ని అసోసియేషన్ ద్వారా శుక్ర వారం వివిధ స్వచ్ఛంద సంస్థల సిబ్బందికి సీపీఆర్ విధానంపై ఉచిత శిక్షణ అందజే శారు. జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఎస్.నరసింహమూర్తి, రెయిన్‌బో ఫౌండేషన్ సిటీ డెస్క్ మేనేజర్ వి.క్రాంతికిరణ్ హాజరైన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్ర మంలో జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు బి.నర్సింగ్‌రావు, ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యలపై అధికారులతో కార్పొరేటర్ల ఏకరువు

సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో కార్పొరేటర్లతో సమావేశమైన అధికారులు

సికింద్రాబాద్, మే 30: సికింద్రాబాద్ సర్కిల్ జీహెచ్ఎంసీ ససజోనల్ కార్యాల యంలో శుక్రవారం జోనల్ కమిషనర్ రవికి రణ్ కార్పొరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో పలు సూచ నలు చేశారు. వచ్చే వన మహోత్సవంలో సాధ్యమైనంతవరకు మొక్కలు నాటాలని, ఇంటింటికి వెళ్లి చెట్లను పంచడానికి తగిన చర్యలు చేపట్టాలని కార్పొరేటర్లు కోరారు. వీధిలైట్ల విషయంలో గతంలో ఈఈఎస్ఎల్ వల్ల విద్యుత్ దీపాలు సరిగా పని చేయలేదని, ఇప్పుడు జీహెచ్ఎంసీ ద్వారా పనులు జరపా లని కోరారు. ఇక వీధి కుక్కల విషయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దీనికి వెటర్నరీ అధికారులు తీవ్రంగా పరిగ ణించి తగిన చర్యలు చేపట్టాలని కార్పొరేటర్లు కోరారు. వచ్చే వర్షాకాలంలో దోమల నివా రణ కోసం చర్యలు చేపట్టి ఎప్పటికప్పుడు బస్తీల్లో స్ప్రే చేస్తూ రోగాల బారిన పడకుండా చూడాలని ఎంటమాలజీ అధికారులను కోరారు. సీసీరోడ్డు డ్రైనేజీ పనుల విషయా లపై కార్పొరేటర్లు చర్చించారు. తమ కాల నీలో డీసిల్టింగ్ పనులు ఇంకా మిగిలి ఉన్నా యని, వర్షాకాలంలో ముంపు వల్ల ఆటం కాలు కలగకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులను కార్పొరేటర్లు కోరారు. సమీవేశంలో నగర డిప్యూటీ మేయర్ శ్రీలతరెడ్డి, పలువురు కార్పొరేటర్లు, ఎస్ఈ ఆశలత, సిటీ ప్లానర్ శ్రీనివాస్, డీడీ వెటర్నరీ చక్రపాణి, డీడీ హార్టికల్చర్ అనిల్, డిప్యూటీ కమిషనర్లు, పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదిశంకరాచార్య జయంతి

ముషీరాబాద్, మే 30: శ్రీవేద భారతి కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో జగద్గురు ఆది శంకరాచార్య జయంతి మహోత్సవం శుక్ర వారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జరిగింది. ఈ సందర్భంగా పులిగడ్డ హను మంతరాయశర్మ రచించిన అమ్మవారి సంకీ ర్తనలు, శ్రీనివాస్‌యాదవ్ చే సంకీర్తన గానం పలువురిని ఆకట్టుకుంది. ముఖ్యఅతిథిగా పర్యావరణవేత్త పి.వనం ప్రసాద్ పాల్గొని కళాకారులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో కె.శ్రీనివాస్, పైడేశ్వరరావు, ఇటుక రాజు, వీణా పాని శాస్త్రి, రవీందర్, స్వరూప రాణి, వై.శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీని సందర్శించిన జాతీయ వైద్య బృందం

గాంధీ దవాఖాన సందర్శించిన జాతీయ వైద్య బృందంతో సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి

బన్సీలాల్‌పేట్, మే 30: ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ వర్క్‌షాప్-2లో భాగంగా 20 రాష్ట్రాల నోడల్ అధికారులు శుక్రవారం గాంధీ దవాఖానను సందర్శిం చారు. గాంధీలో రికార్డుల డిజిటల్ నిర్వహణ సౌకర్యాలు, వేగవంతమైన ఓపీ సేవలు, స్కాన్ అండ్ షేర్ విధానం, ల్యాబ్‌లో డిజిటల్ సేవలు, టోకెన్ సిస్టం ద్వారా ఓపీ చీటీ, పైలట్ ప్రాజెక్ట్‌గా డాక్టర్స్ ప్రిస్క్రిప్షన్ అందించే విష యాలను గాంధీ దవాఖాన నోడల్ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి వారికి వివరించారు. క్రాస్-లెర్నింగ్ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన వైద్య బృందానికి, గాంధీ దవాఖానలో అందిస్తున్న సేవలను సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి, సీఎస్ ఆర్ఎంఓ డాక్టర్ శేషాద్రి వివరించారు. రోగుల రికార్డులు డిజి టల్ చేయడం ద్వారా వారి ఆరోగ్య వివరాలు వారి మొబైల్ నంబర్ ద్వారా వారి డిజిటల్ హెల్త్ అకౌంట్‌లో ఉంటాయని దీని ద్వారా వివరాలు, ల్యాబ్ రిపోర్టులు జీవితాంతం అందుబాటులో ఉంటాయని తెలిపారు. వంద శాతం డిజిటల్ చేయాలని కృషి చేస్తు న్నామని తెలిపారు. జాతీయస్థాయి మెడికల్ బృంద సభ్యులు డాక్టర్ పంకజ్ అరోరా, సౌర బ్‌సింగ్, రితిక, బబిత, అభ్యుదయ, ఆర్ఎం ఓలు డాక్టర్ రజని, డాక్టర్ మీనాక్షి , డాక్టర్ నజీమ్, డాక్టర్ సుధీర్, డాక్టర్ యోగి, డాక్టర్ నవీన్, డాక్టర్ సరిత, సిబ్బంది యూసుఫ్, కిరణ్, జగదీష్, చిరంజీవి, సుప్రియ, నరేష్, రాష్ట్ర బృందం దివ్య, సురేష్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

కవాడిగూడ, మే 30: ప్రభుత్వం తెలం గాణ ఉద్యమకారులను ఆదుకోవాని తెలం గాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ తుమ్మల ప్రపుల్‌రాంరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ పిలుపు మేరకు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ఉద్యమకారు లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వ ర్యంలో శుక్రవారం లోయర్‌ట్యాంక్‌బండ్ లోని ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాల యంలో రాణాప్రతాప్‌సింగ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు చంద్రన్న ప్రసాద్, మోహన్ బైరాగి, స్వరూప, లలిత, సుచ రిత, హరి, రవి, నర్సయ్య, కుర్మయ్య తది తరులు పాల్గొన్నారు.

శ్రమజీవన కెరటాలు పుస్తకం ఆవిష్కరణ

ముషీరాబాద్, మే 30: భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం (బీఎన్ఆర్‌కేఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శ్రమజీవన కెరటాలు పుస్తక ఆవిష్కరణ సభ జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలన్న రచిం చిన పుస్తకాన్ని దివంగత కార్మిక నేతల కుటుంబ సభ్యులు ఆవిష్కరించారు. కార్య క్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్, తాటికొండ మధు, కిషోర్, కుమారస్వామి, పిల్లి హరిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ సమస్యలపై సమావేశంలో ప్రస్తావన

జోనల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మెట్టుగూడ కార్పొరేటర్

సికింద్రాబాద్, మే 30: సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో కమిష నర్ రవికిరణ్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత అధ్యక్షతన సికింద్రాబాద్ జోన్ కార్పొ రేటర్లతో జరిగిన కౌన్సిల్ సమావేశానికి మెట్టు గూడ కార్పొరేటర్ సునీత హాజరయ్యారు. తమ డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై సమా వేశంలో ప్రస్తావించారు. అలాగే పెండింగ్ పనులను జెడ్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సంద ర్భంగా డివిజన్ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని బీఆర్ఎస్ పక్షాన గళం విని పించారు.

గ్రామీణ ప్రాంత స్థితిగతులపై అధ్యయనాలు జరగాలి

అమీర్‌పేట్, మే 30: గ్రామీణ ప్రాంత స్థితిగతులపై మరిన్ని అధ్యయనాలు జరగాలని, వాటి ద్వారానే ప్రభుత్వం ప్రత్యేక పాలసీలను తీసుకువచ్చి బడ్జెట్ కేటాయింపులు జరిపేందుకు ఆస్కారం ఉంటుందని పంచాయతీరాజ్ అండ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) ఆధ్వ ర్యంలో పేదరికం, అసమానతలపై దృష్టిసారించి ప్రధానంగా ఆరోగ్యం, పోషకాహారం, విద్యా భ్యాసం, నైపుణ్యాలు, ఉపాధి, సామాజిక-భావోద్వేగ అభివృద్ధి, పని, కుటుంబ జీవితాలు, గృహ లక్షణాలు వంటి అంశాలపై జరిపిన అధ్యయనాలు వేదికలను శుక్రవారం బేగంపేటలోని సెస్ ఆడిటోరియంలో విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ సెస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సర్వేలు, అధ్యయనాలు ప్రభుత్వాలకు మార్గనిర్దేశం చేస్తాయన్నారు. సెస్ అధ్యయనాలు వాస్తవ పరిస్థితులకు దర్పణం పడుతున్నాయన్నారు. మారుతున్న పరిస్థి తుల్లో గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను క్రమంగా పరిష్కరించేందుకు ఎంతో ఉపయోగప డుతున్నాయని తెలిపారు. ఇక్వాయ్ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ విశిష్ట ప్రొఫెసర్ మహేంద్ర దేవ్ అధ్యక్షత వహించగా ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ కమిషనర్ నిర్మల కాంతిచెస్లీ ఎనోచ్ఎం సీపీఓ డాక్టర్ పద్మజ, సెస్ డైరె క్టర్ ప్రొఫెసర్ రేవతి, ప్రభుత్వ అధికారులు, విద్యావేత్తలు, పరిశోధకులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బొల్లారం, మే 30: మద్యంమత్తులో ఉన్న వ్యక్తిని పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తుండగా కుప్పకూలడంతో అతడిని దవాఖానకు తరలించగా చికిత్స పొందు తూ మృతి చెందిన సంఘటన శుక్రవారం బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై శివశంకర్ వివ రాల ప్రకారం హస్మత్‌పేటకు చెందిన మహమ్మద్ ఆరిఫుద్దీన్ (43) 15 ఏండ్ల క్రితం గుండె నొప్పి వచ్చింది. ఐదేళ్ల కింద రెండోసారి గుండె నొప్పి వచ్చింది. దీంతో పాటు కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. గుడిమల్కాపూర్‌లో చికిత్స చేయించుకుంటున్నాడు. ఈ నెల 29న ఇద్దరు స్నేహితులు మద్యానికి బాని సైన ఆరిఫుద్దీన్‌ను తీసుకొని మద్యం తాగ డానికి కొంపల్లికి వెళ్లారు. తిరుగు ప్రయా ణంలో బోయినపల్లిలోని గాంధీ ఐడియా లజీ సెంటర్ వద్ద ఆటోను ఆపి, ముగ్గురు రోడ్డుపైన మద్యం తాగుతూ హంగామా చేశారు. అదే సమయంలో పెట్రోలింగ్ సిబ్బంది ప్రశ్నించగా పోలీసులతో వాగ్వా దానికి దిగారు. దీంతో ఓ కానిస్టేబుల్ ఆరి ఫుద్దీన్ తీసుకొని ద్విచక్ర వాహనంపై, హోంగార్డు మరో ఇద్దరిని ఆటోలో ఘటన స్థలం నుంచి పోలీస్ స్టేషన్‌కు బయలుదే రారు. పీఎస్ ఎదురుగా ఉన్న బస్టాప్ వద్ద కు చేరుకోగానే ఆపాలని ఆరిఫుద్దీన్ కాని స్టేబుల్‌ను కోరాడు. వాహనాన్ని దిగిన ఆరిఫుద్దీన్ డివైడర్‌పై కూర్చొని ఒక్కసారి గా కుప్పకూలాడు. పోలీసులు చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతి చెందాడని వైద్యులు ధ్రువీకరించారు. మృ తుడి తండ్రి నవుజుద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఏసీపీని కలిసిన నాయకులు

చిలుకలగూడ ఏసీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

సికింద్రాబాద్, మే 30: ఇటీవల బాధ్య తలు చేపట్టిన ఈస్ట్ జోన్ చిలుకలగూడ డివిజన్ ఏసీపీ శశాంక్‌రెడ్డిని పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసా రు. ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ ఆధ్వర్యంలో బౌద్ధనగర్ డివిజన్ నాయకులు ఏసీపీకి శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో నాయకులు సత్య నారాయణ, సత్యనారాయణ నేత, రఘు, ఎడ్ల రుద్ర, దేవేందర్, జగదీష్, చాగంటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.